| 2వ అధ్యాయము | | Luke Chapter 2 |
|---|---|---|
| ఆ దినములలో సర్వలోకమునకు ప్రజా సంఖ్య వ్రాయవలెనని కైసరు ఔగుస్తు వలన ఆజ్ఞ ఆయెను. | 1 | And it came to pass in those days, that there went out a decree from Caesar Augustus that all the world should be taxed. |
| ఇది కురేనియు సిరియా దేశమునకు అధిపతియై యున్నప్పుడు జరిగిన మొదటి ప్రజా సంఖ్య. | 2 | (And this taxing was first made when Cyrenius was governor of Syria.) |
| అందరును ఆ సంఖ్యలో వ్రాయబడ వలెనని తమ తమ పట్టణములకు వెళ్ళిరి. | 3 | And all went to be taxed, every one into his own city. |
| యోసేపు దావీదు వంశములోను గోత్రములోను పుట్టినవాడు గనుక తనకు భార్యగా ప్రధానము చేయబడి, గర్భవతియై యుండిన మరియతో కూడా | 4 | And Joseph also went up from Galilee, out of the city of Nazareth, into Judaea, unto the city of David, which is called **Bethlehem**; (because he was of the house and lineage of David:) Matt 2:1 |
| ఆ సంఖ్యలో వ్రాయబడుటకు గలిలయలోని నజరేతునుండి యూదయలోని బేత్లెహేమనబడిన దావీదు ఊరికి వెళ్ళెను. | 5 | To be taxed with Mary his espoused wife, being great with child. |
| వారక్కడ నున్నప్పుడు ఆమె ప్రసవదినములు నిండెను గనుక | 6 | And so it was, that, while they were there, the days were accomplished that she should be delivered. |
| తన తొలిచూలు కుమారుని కని పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున, ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను. | 7 | And she brought forth her **firstborn** son, and wrapped him in swaddling clothes, and laid him in a manger; because there was no room for them in the inn. Exod 13:2, Matt 1:25 |
| ఆ దేశములో కొందరు గొఱ్ఱెల కాపరులు పొలములో నుండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా | 8 | And there were in the same country shepherds abiding in the field, keeping watch over their flock by night. |
| ప్రభువు దూత వారి యొద్దకువచ్చినిలిచెనుప్రభువు మహిమ వారి చుట్టు ప్రకాశించినందున వారు మిక్కిలి భయపడిరి. | 9 | And, lo, the angel of the Lord came upon them, and the glory of the Lord shone round about them: and they were sore afraid. |
| అయితే ఆ దూత “భయపడకుడి ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోష కరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. | 10 | And the angel said unto them, Fear not: for, behold, I bring you good tidings of great joy, which shall be to all people. |
| దావీదు పట్టణ మందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు. | 11 | For unto you is born this day in the city of David a Saviour, which is Christ the Lord. |
| దానికిదే మీ కానవాలు – ఒక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొని యుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను. | 12 | And this shall be a sign unto you; Ye shall find the babe wrapped in swaddling clothes, lying in a manger. |
| వెంటనే పరలోక సైన్య సమూహము ఆ దూతతో కూడ నుండి– “సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు | 13 | And suddenly there was with the angel a multitude of the heavenly **host** praising God, and saying, Gen 32:2, Josh 5:14, Psa 103:21, Ps148:2 |
| ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానమును కలుగును గాక” యని దేవునికి స్తోత్రము చేయుచుండెను. | 14 | Glory to God in the highest, and on earth peace, good will toward men. |
| ఆ దూతలు తమ యొద్ద నుండి పరలోకమునకు వెళ్ళిన తరువాత ఆ గొఱ్ఱెలకాపరులు,జరిగిన ఈ కార్యమును ప్రభువు మనకు తెలియజేయించి యున్నాడు మనము బేత్లెహేము వరకు పోయి చూతము రండని యొకనితో నొకడు చెప్పుకొని, | 15 | And it came to pass, as the angels were gone away from them into heaven, the shepherds said one to another, Let us now go even unto Bethlehem, and see this thing which is come to pass, which the Lord hath made known unto us. |
| త్వరగా వెళ్ళి మరియను, యోసేపును, తొట్టిలో పండుకొని యున్న శిశువును చూచిరి. | 16 | And they came with haste, and found Mary, and Joseph, and the babe lying in a manger. |
| వారు చూచి, యీ శిశువును గూర్చి తమతో చెప్పబడిన మాటలను ప్రచురము చేసిరి. | 17 | And when they had seen it, they made known abroad the saying which was told them concerning this child. |
| గొఱ్ఱెల కాపరులు తమతో చెప్పిన సంగతులను గూర్చి విన్నవారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి. | 18 | And all they that heard it wondered at those things which were told them by the shepherds. |
| అయితే మరియ ఆ మాటలన్నియు తన హృదయములో తలపోసుకొనుచు | 19 | But Mary kept all these things, and pondered them in her heart. |

| | | |
|---|---|---|
| భద్రము చేసికొనెను. | | |
| అంతట ఆ గొఱ్ఱెల కాపరులు తమతో చెప్పబడినట్టుగా తాము విన్నవాటిని, కన్నవాటిని గూర్చి దేవుని మహిమపరచుచు, స్తోత్రము చేయుచు తిరిగి వెళ్ళిరి. | 20 | And the shepherds returned, glorifying and praising God for all the things that they had heard and seen, as it was told unto them. |
| ఆ శిశువునకు సున్నతి చేయవలసిన ఎనిమిదవ దినము వచ్చినప్పుడు గర్భమందాయన పడక మునుపు, దేవదూత చేత పెట్టబడిన యేసు అను పేరు వారు ఆయనకు పెట్టిరి. | 21 | And when eight days were accomplished for the circumcising of the child, his name was called JESUS, which was so named of the angel before he was conceived in the womb. |
| మోషే ధర్మశాస్త్రము చొప్పున వారు తమ్మును శుద్ధి చేసుకొను దినములు గడచినప్పుడు | 22 | And when the days of her purification according to the law of Moses were accomplished, they brought him to Jerusalem, to present him to the Lord; |
| ప్రతి తొలిచూలు మగపిల్ల ప్రభువునకు ప్రతిష్ఠ చేయబడవలెను అని ప్రభువు ధర్మశాస్త్రము నందు వ్రాయబడినట్లు ఆయనను ప్రభువుకు ప్రతిష్ఠించుటకును | 23 | (As it is written in the law of the LORD, Every male that **openeth** the womb shall be called holy to the Lord;) Exod 13:2, Num 18:15 |
| ప్రభువు ధర్మశాస్త్రమునందు చెప్పబడినట్లు గువ్వల జతనైనను రెండు పావురపు పిల్లలనైనను బలిగా సమర్పించుటకును వారు ఆయనను యెరూషలేమునకు తీసుకొనిపోయిరి. | 24 | And to offer a sacrifice according to that which is said in the law of the Lord, A pair of turtledoves, or two young pigeons. Lev 12:6 |
| యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను, అతడు నీతి మంతుడును భక్తి పరుడునై యుండి, ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతని మీద నుండెను. | 25 | And, behold, there was a man in Jerusalem, whose name was Simeon; and the same man was just and devout, waiting for the consolation of Israel: and the Holy Ghost was upon him. |
| అతడు ప్రభువు యొక్క క్రీస్తును చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను ఆత్మ వశుడై అతడు దేవాలయములోనికి వచ్చెను | 26 | And it was revealed unto him by the Holy Ghost, that he should not see death, before he had seen the Lord's Christ. |
| అంతట ధర్మశాస్త్ర పద్ధతి చొప్పున ఆయన విషయమై జరిగించుటకు తలిదండ్రులు శిశువైన యేసును | 27 | And he came by the Spirit into the templeand when the parents brought in the child Jesus, to do for him after the custom of the law, |
| దేవాలయము లోనికి తీసుకొని వచ్చినప్పుడు, అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను- | 28 | Then took he him up in his arms, and blessed God, and said, |
| “నాథా, యిప్పుడు నీ మాట చొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు. | 29 | Lord, now lettest thou thy servant depart in peace, according to thy word: |
| నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన | 30 | For mine eyes have seen thy salvation, |
| నీ రక్షణను, అన్యజనులకు నిన్ను బయలు పరచుటకు | 31 | Which thou hast prepared before the face of all people; |
| వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నేను కన్నులారా చూచితిని” | 32 | **A light** to lighten the Gentiles, and the glory of thy people Israel. Isa 9.2. Isa 42 6 Isa 42 7. Isa 60 1. Matt 4 16 Eph 5 14 |
| యోసేపును ఆయన తల్లియు ఆయనను గూర్చి చెప్పబడిన మాటలను విని ఆశ్చర్యపడిరి. | 33 | And Joseph and his mother marvelled at those things which were spoken of him. |
| సుమెయోను వారిని దీవించి –“ఇదిగో అనేక హృదయా లోచనలు బయలుపడునట్లు ఇశ్రాయేలీయులలో అనేకులు పడుటకును తిరిగి లేచుటకును వివాదాస్పదమైన గుర్తుగా ఈయననియమింపబడి యున్నాడు. | 34 | And Simeon blessed them, and said unto Mary his mother, Behold, this child is set for the fall and rising again of many in Israel; and for a sign which shall be spoken against; |
| మరియు నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొని పోవును” అని ఆయన తల్లియైన మరియతో చెప్పెను | 35 | (Yea, a sword shall pierce through thy own soul also,) that the thoughts of many hearts may be revealed. |
| మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి, | 36 | And there was one Anna, a prophetess, the daughter of Phanuel, of the tribe of **Aser**: she was of a great age, and had lived with an hus -band seven years from her virginity; Rev 7:6 |
| బహుకాలము గడచినదై, ఎనుబది నాలుగు సంవత్సరములు విధవరాలై యుండి దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబవళ్ళు సేవ | 37 | And she was a widow of about fourscore and four years, which departed not from the temple, but served God with fastings and prayers night and day. |

| | | |
|---|---|---|
| చేయుచుండెను. | | |
| ఆమె కూడా ఆ ఘడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెను. అంతట | 38 | And she coming in that instant gave thanks likewise unto the Lord, and spake of him to all them that looked for redemption in Jerusalem. |
| వారు ప్రభువు ధర్మశాస్త్రము చొప్పున సమస్తము తీర్చిన పిమ్మట గలిలయలోని నజరేతను తమ ఊరికి తిరిగి వెళ్ళిరి. | 39 | And when they had performed all things according to the law of the Lord, they returned into **Galilee**, to their own city Nazareth. Matt 2:22 |
| బాలుడు జ్ఞానముతో నిండుకొనుచు, ఎదిగి బలము పొందుచుండెను దేవుని దయ ఆయన మీద నుండెను. | 40 | And the child grew, and waxed strong in spirit, filled with wisdom: and the grace of God was upon him. |
| పస్కా పండుగప్పుడు ఆయన తలిదండ్రులు ఏటేటా యెరూషలేమునకు వెళ్ళుచుండెడి వారు. | 41 | Now his parents went to Jerusalem every year at the feast of the passover. |
| ఆయన పన్నెండేళ్ళవాడైయున్నప్పుడు ఆ పండుగ నాచ రించుటకై వాడుక చొప్పున వారు యెరూషలేమునకు వెళ్ళిరి. | 42 | And when he was twelve years old, they went up to Jerusalem after the custom of the feast. |
| ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్ళుచుండగా బాలుడైన యేసు యెరూషలేములో నిలిచెను. ఆయన తలిదండ్రులు ఆ సంగతి తెలియక | 43 | And when they had fulfilled the days, as they returned, the child Jesus tarried behind in Jerusalem; and Joseph and his mother knew not of it. |
| ఆయన సమూహములో నున్నాడని తలంచి, ఒక దిన ప్రయాణములో సాగిపోయి, తమ బంధువులలోను నెలవైన వారిలోను ఆయనను వెదకుచుండిరి. | 44 | But they, supposing him to have been in the company, went a day's journey; and they sought him among their kinsfolk and acquaintance. |
| ఆయన కనబడనందున ఆయనను వెదకుచు యెరూషలేము నకు తిరిగి వచ్చిరి. | 45 | And when they found him not, they turned back again to Jerusalem, seeking him. |
| మూడు దినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచుండగా చూచిరి. | 46 | And it came to pass, that after three days they found him in the temple, sitting in the midst of the doctors, both hearing them, and asking them questions. |
| ఆయన మాటలు విన్నవారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయ మొందిరి. | 47 | And all that heard him were astonished at his understanding and answers. |
| ఆయన తలిదండ్రులాయనను చూచి మిక్కిలి ఆశ్చర్య పడిరి. ఆయన తల్లి – "కుమారుడా, మమ్మును ఎందుకు ఈలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదకుచుంటిమి" అని ఆయనతో చెప్పగా, | 48 | And when they saw him, they were amazed: and his mother said unto him, Son, why hast thou thus dealt with us? behold, thy father and I have sought thee sorrowing. |
| ఆయన–"*మీరేల నన్ను వెదకుచుంటి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా*" యని వారితో చెప్పెను. | 49 | And he said unto them, ***How is it that ye sought me? wist ye not that I must be about my Father's business?*** |
| అయితే తమతో చెప్పిన మాట వారు గ్రహింపలేదు. అంతట ఆయన వారితో కూడా బయలు దేరి | 50 | And they understood not the saying which he spake unto them. |
| నజరేతునకు వచ్చి వారికి లోబడియుండెను. ఆయన తల్లి ఈ సంగతు లన్నిటిని తన హృదయములో భద్రము చేసుకొనెను. | 51 | And he went down with them, and came to Nazareth, and was subject unto them: but his mother kept all these sayings in her heart. |
| యేసు జ్ఞానము నందును, వయస్సునందును, దేవుని దయ యందును, మనుష్యుల దయయందును వర్థిల్లు చుండెను. | 52 | And Jesus increased in wisdom and stature, and in favour with God and man. |